క్లుప్తంగా

నేటితో ముగియనున్న పోస్టల్ బ్యాలెట్



ఓటింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్‌ఓ మోహనరావు

రాజంపేట : నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ బుధవారంతో ముగియనున్నది. మూడవ రోజున రాజంపేట సబ్ కలెక్టరేట్‌లో ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. 159 ఓట్లు పోల్ అయ్యాయి. చాలా మంది తమకు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే అవకాశం లేకపోవడంతో తాజాగా తమ శాఖల ధృవీకరణ పత్రంతో ఓటుకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌ఓ మోహన్‌రావు మాట్లాడుతూ అందరి సహకారంతో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించామన్నారు. పోస్టల్ బ్యాలెట్‌తో ఓటు వేసుకునే అవకాశం లేని వారికి ఓటు వేసుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఎన్నికల నిబంధనల మేరకు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కొనసాగిందన్నారు. బ్యాలెట్ బాక్స్‌ను ట్రెజరీలో భద్రపరచడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రంలోని ఏజెంట్ల సమక్షంలో సీల్ వేయడం జరుగుతుందన్నారు. ఈయనతో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఇన్బనథన్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

వై.కోటలో విస్తృత ప్రచారం



ప్రచారంలో సీడీ నాగేంద్ర, మల్లెం ఈశ్వరయ్యలు

ఓబులవారిపల్లె : ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎంపీపీ చీర్ల నాగమ్మ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం వైకోట గ్రామంలో ఎంపీపీ నాగమ్మ వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. రాత్రి సమయంలో గ్రామంలో ప్రచారం జాతరను తలపిస్తోంది. జగన్ పాటకు నృత్యాలు చేస్తూ యువత, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని జరిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లెం ఈశ్వరయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిడి నాగేంద్ర, నాయకులు సుధాకర్ రాజు, దేశయ్య, వెంకటేష్, కో–ఆప్షన్ మెంబర్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతికి అండగా నిలుద్దాం



జీవీపురంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

ఓబులవారిపల్లె : సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని, ఆయనకు అండగా నిలిచి మరొక్కసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌ను చేసుకుందామని ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గాదెల వెంకటాపురం పంచాయతీ చెంచువారిపల్లె, నూకనపల్లె, గాదెల పంచాయతీ, ఎస్సీ కాలనీ దళితవాడ, చిన్నఓరంపాడు పంచాయతీ, త్యాగరాజు కాలనీలో ఆయన నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజల కష్టాల తెలిసినవాడు వైఎస్ జగన్ అని ఆయన గెలుపు అందరి జీవితాలకు ఓ మలుపు అని తెలియజేశారు. ఐదేళ్ల సంక్షేమం, అభివృద్ధి చేశామని, మీ అందరి ఆశీర్వాదాలతో ప్రభుత్వంలోకి వచ్చాక సీఎం జగన్ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి దిశగా అడుగులు వేస్తారన్నారు. అంతకుముందు జీవీపురంలో సాయికిషోర్ రెడ్డి, నాయకులకు కొమ్మూరు నారాయణరెడ్డి ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కొమ్మూరు భాస్కర్‌రెడ్డి, కొమ్మూరు శంకర్‌రెడ్డి, ముక్కా శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ ముక్కా రమేష్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ షేక్ ఖలీల్ బాషా, ఎంపీటీసీ కొత్త నరసింహులు, మాజీ ఎంపీపీ రామకృష్ణయ్య, గురివిరెడ్డి అశోక్‌రెడ్డి, ఎస్‌పి వెంకటసుబ్బారెడ్డి, ఎంపీటీసీ గోగడ దుర్గాప్రసాద్, ఎస్సీ కన్వీనర్ బీఆర్ ప్రేమ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అవగాహన

రాయచోటి అర్బన్ : రాయచోటిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన బ్యాంకులో సైబర్ మోసాలు, ఆర్థిక కార్యకలాపాల నిర్వహణపై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఆర్థిక విషయాల్లో ఎలాంటి ప్రణాళికతో ముందుకెళ్లాలి? వంటి అంశాలపై ఆ బ్యాంకు చీఫ్ మేనేజర్ జగదీశ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు.

టీబీ వ్యాధిపై అవగాహన

గాలివీడు : టీబీ, కుష్టి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని అడిషనల్ డీఎంహెచ్‌ఓ శైలజ సిబ్బందికి సూచించారు. మంగళవారం మండలంలోని నూలివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలను గడువులోపల పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆధ్యాత్మిక క్షేత్రం..

అభివృద్ధికి కేంద్రం

- ప్రగతి బాటలో నందలూరు మండలం పరుగులు
- టీటీడీ పరిధిలోకి సౌమ్యనాథాలయం
- వైద్య, విద్యకు అత్యధిక నిధులు
- సంక్షేమంతో పేదల బ్రతుకుల్లో మార్పులు
- రూ.100కోట్లతో శాశ్వత అభివృద్ధి పనులు

నందలూరు (రాజంపేట) : వైఎస్సార్‌సీపీ పాలనలో నందలూరు మండలం అన్ని అంశాలలో అభివృద్ధిలో పరుగులు పట్టింది. గ్రామాల ముంగిటకు ప్రభుత్వ పాలన చేరింది. వైద్య, విద్యకు అత్యధికంగా నిధులు కేటాయించారు. మండలంలో 2019 నుంచి ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై 'సాక్షి' స్పెషల్ ఫోకస్.

రూ.100 కోట్లతో శాశ్వత అభివృద్ధికి బాటలు

రూ.100కోట్లతో శాశ్వత అభివృద్ధికి ఈ ఐదేళ్లలో బాటల పడ్డాయి. రూరల్ అర్బన్ మిషన్ కింద స్వంత భవనాలు నిర్మాణాలు చేపట్టారు. ఈ నిధులతో ప్రభుత్వ కార్యాలయాలకు నూతన శోభను సంతరించుకుంది. ఈ క్రమంలోనే నందలూరు మండల పరిషత్ కార్యాలయం రూ.70లక్షల వ్యయంతో నిర్మితమైంది. టీడీపీ పాలనలో నిర్మితమైన మండల పరిషత్ కార్యాలయం అధ్వాన్న స్థితికి చేరుకున్న క్రమంలో జగనన్న పాలనలో నూతన మండల పరిషత్ కార్యాలయం నిర్మితమైంది. అలాగే వ్యవసాయశాఖ భవనాలు రూ.50 లక్షలతో నిర్మితమైంది.



నందలూరు జిల్లా పరిషత్ హైస్కూల్

జిల్లాలో ఐఏఎస్‌ల హైస్కూల్‌గా నందలూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రసిద్ధి చెందిన సంగతి తెలిసిందే.

పల్లెల ముంగిటకు ప్రభుత్వ పాలన

మండలంలోని పల్లెల ముంగిటకు ప్రభుత్వ పాలన చేరే విధంగా నూతన భవనాల నిర్మాణాలు చేపట్టారు. మండలంలో 12 సచివాలయాలకు గాను రూ.4.80 కోట్లు కేటాయించారు. అలాగే 11 రైతు భరోసా కేంద్రాలకు రూ.2.40 కోట్లు కేటాయించారు. వీటి ద్వారా సచివాలయ వ్యవస్థ నిర్వహణ, అలాగే వ్యవసాయ, ఉద్యానవన రైతులకు సేవలందించే రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. అలాగే మండలంలో 17 హైస్కూల్‌లు ఉన్నాయి. 6 వేల మంది విద్యార్థులు ఉన్నారు.

రహదారులు, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం ఇలా అన్నింటికీ కోట్ల రూపాయలు వెచ్చిస్తూ, ప్రజలకు సౌకర్యవంతమైన పాలన అందించింది. ఐదేళ్లలో పేదల బ్రతుకులు మార్చే విధంగా వివిధ



లేబాక రైతుభరోసా కేంద్రం

పథకాల కింద వందల కోట్ల నిధులను లబ్ధిదారుల ఖాతాల్లోకి వేశారు. దీంతో పేదల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి. అర్హులైన వారికి ఇంటి స్థలాలు కేటాయించి, ఇంటి నిర్మాణాలకు సహకారం అందిస్తూ గూడులేని పేదవాడు ఉండాలనే సంకల్పం దిశగా అడుగులు వేస్తున్నారు. అన్ని వర్గాలకు మేలు చేకూర్చే విధంగా సాగిన వైఎస్సార్‌సీపీ పాలనపై అంతటా హర్షం వ్యక్తమవుతోంది.

విస్తృతంగా వైద్య సేవలు

మండలంలో వివిధ గ్రామాల్లో వైద్య సేవలు విస్తృతంగా అందించేందుకు హెల్త్‌సెంటర్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. టంగుటూరు, లేబాక, పాటూరు, నల్లతిమ్మాయపల్లెల్లో ఒక్కో విలేజ్ హెల్త్ క్లినిక్ రూ.25లక్షల వ్యయంతో హెల్త్ సెంటర్లను నిర్మితం చేశారు. అలానే నాగిరెడ్డిపల్లె, పాటూరు గ్రామాల్లో రూ.35 లక్షలతో హెల్త్ సెంటర్లను నిర్మితం చేశారు. ఫలితంగా గ్రామాల ముంగిటకు వైద్య సేవలు వెళ్లాయి. దీంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదలకు మెరుగైన ఆరోగ్యం అందించాలన్న సంకల్పం ఫలితంగా మండలంలో వైద్యరంగం పుంతలు తొక్కింది.



చెన్నయ్యగారిపల్లెలోని సచివాలయం

సౌమ్యనాథాలయం టీటీడీలో విలీనం

జిల్లాలో ప్రసిద్ధి చెందిన నందలూరు సౌమ్యనాథాలయం తిరుమల తిరుపతి దేవస్థానంలో వీలనమైంది. అప్పటి వరకు దేవాదాయశాఖ ఆధ్వర్యంలో కొనసాగింది. టీటీడీ ఆధ్వర్యంలో ఇప్పుడు సౌమ్యనాథాలయం నిర్వహణ కొనసాగుతోంది. టీటీడీలో విలీనం తర్వాత భక్తులకు మెరుగైన సేవలందిస్తున్నారు. అలాగే స్వామివారికి జరిగే నిత్య కైంకర్యాలు అద్భుతంగా నిర్వహణ కొనసాగుతోంది. జిల్లా నలుమూల నుంచి కాకుండా ఇతర జిల్లాల నుంచి భక్తులు ఆలయానికి చేరుకుంటున్నారు. స్వామి దర్శనార్థం ప్రతి శనివారం ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతోంది.

క్రీడల కేంద్రంగా..



కెడీఏ సబ్‌సెంటర్(క్రికెట్ క్రీడా-శిక్షణ కేంద్రం)

క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ వైఎస్సార్ డిస్ట్రిక్ట్ ఆధ్వర్యంలో నందలూరు సబ్‌సెంటర్‌తో క్రీడామైదానం ఇప్పుడు క్రికెట్ శిక్షణా కేంద్రంగా మారింది. గత నాలుగేళ్ల నుంచి క్రికెట్ సబ్‌సెంటరు(సీఏవైడీ) నుంచి ఎంతో మంది రాష్ట్ర, జిల్లా స్థాయిలో క్రికెటర్లగా రాణించారు. అంతరాష్ట్ర స్థాయిలో క్రికెట్‌కు ఈ సబ్‌సెంటర్ నుంచి ఎంపికయ్యారు. క్రికెట్‌లో అండర్ – 12, 14, 19, 23, సీనియర్స్ 40 మంది వరకు క్రికెట్‌లో రాణించారు. తాజాగా అండర్ – 19, 23, సీనియర్స్‌ల 7 మంది నందలూరు సబ్‌సెంటర్ నుంచి వివిధ విభాగాల్లో క్రికెట్‌కు ఎంపికైయ్యారు.

ప్రచారంలో ఆకేపాటి సతీమణి



ఇంటింటి ప్రచారంలో ఆకేపాటి జ్యోతి

రాజంపేట టౌన్ : వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి విజయం కోసం ఆయన సతీమణి ఆకేపాటి జ్యోతి మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌ఎస్ రోడ్డు, ఎస్వీ నగర్, సాతపల్లె ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె సీఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని తెలియజేసి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు. ఎమ్మెల్యేగా ఆకేపాటి అమర్‌నాథరెడ్డిని, ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిలను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జ్యోతి ఇటు ప్రజలతో అటు వ్యాపారులతో మమేకమై ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులను ఎన్నుకుంటేనే ప్రజలకు మేలు చేకూరుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె ఓ టిఫిన్ దుకాణంలో దోసెలు వేసి తాను మీలో ఒకరినని చెప్పుకొచ్చారు. ఆమె వెంట వైఎస్సార్‌సీపీ వివిధ విభాగాల కన్వీనర్లు దండు గోపి, సత్యాల రామకృష్ణ, బొజ్జా పెంచలయ్య, మిర్యాల సురేఖ, ముని, తేజ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యం



టక్కోలి గ్రామంలో ప్రచారం నాయకులు

సిద్దవటం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతిగా వారి ఆర్థికాభివృద్దే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నారని మండల కన్వీనర్ నీల కంఠారెడ్డి తెలిపారు. సిద్దవటం మండలంలోని టక్కోలి హరిజనవాడలో మంగళవారం ఆయన వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా తిరిగి నమూనా బ్యాలెట్ పత్రాలను అందజేస్తూ, ఓట్లు ఎలా వేయాలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 5 సంవత్సరాల పాలనలో జరిగిన సంక్షేమాభివృద్ధిని ప్రజలకు వివరించారు. రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డికి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. మోసపు మాటలను చెప్పే చంద్రబాబును తరిమికొట్టాలని, మాట మీద నిలబడే వైఎస్ జగన్‌కు పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకుడు క్రిష్టారెడ్డి, వైఎస్ఆర్‌సీపీ నాయకులు సింగం ఆనంద్ రెడ్డి, నిమ్మకాయల గంగిరెడ్డి, రంగారెడ్డి, అండ్లూరు శివారెడ్డి, సింగం నాగరాజురెడ్డి, నరసింహారెడ్డి, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే జగనన్నను సీఎంను చేస్తాయి

పెనగలూరు (ఓబులవారిపల్లె) : నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మళ్లీ సీఎంను చేస్తాయని రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి అన్నారు. మంగళవారం నల్లపరెడ్డిపల్లి పంచాయతీలోని నల్లపరెడ్డిపల్లి, గుతితరెడ్డిగారిపల్లె, ముండ్లవారిపల్లె గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు ద్వారా రూ. లక్షకు పైగా లబ్ధి చేకూరిందన్నారు. అంతకుముందు మండల వైస్ ప్రెసిడెంట్ కొండూరు విజయ్‌రెడ్డి మాట్లాడుతూ కరోనా కాలంలోనూ సంక్షేమ పథకాలు ఆపకుండా ప్రతి పథకాన్ని ప్రజలకు అందించిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఎమ్మెల్యే కొరముట్లకు ఒక ఓటు, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి మరో ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కేతా చక్రపాణి, మండల వైస్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, బండి సానారెడ్డి, పిచ్చిరెడ్డి, లేబాకు వెంకటరెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు తలమంచి ధనుంజయ రెడ్డి, సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, సిద్ధవరం శ్రీనివాసులు రెడ్డి, ముదిరాజ్ సంఘం రాష్ట్ర డైరెక్టర్ గుండ్లూరు ఈశ్వరయ్య, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కొండూరు అజయ్, విజయ్ రెడ్డి, నాయకులు

వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు



రాజంపేట టౌన్: వైఎస్సార్ సీపీలో చేరిన మెకానిక్‌లతో మున్సిపల్ ఛైర్మన్ పోలా



రాజంపేట రూరల్: పార్టీలో చేరిన రామిశెట్టి నారాయణ తదితరులు

నందలూరు(రాజంపేట) : రాజంపేట వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి సమక్షంలో నందలూరు టీడీపీ మైనార్టీ నేతలు వైఎస్సార్‌సీపీలో చేరారు. మంగళవారం రాజంపేట పట్టణంలోని ఆకేపాటి భవన్‌లో నందలూరు మండలం టీడీపీ మైనార్టీ నాయకులు గౌస్ బేగ్, ఝాఫర్ బేగ్, ఇలియాస్ బేగ్, అన్వర్ బేగ్, ఉస్మాన్ బేగ్, హంజాబేగ్, జునైద్ బేగ్, జుబేర్ బేగ్, ఫయాజ్, మౌలాలి, మస్తాన్, ఉమర్ బేగ్, దిలావర్ మున్నా, అలీ షేర్‌లు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే కాపు యువనాయకులు నట్వా వినయ్ కుమార్ వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆకేపాటి అమరనాథరెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా చేస్తున్న సంక్షేమ అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గడికోట వెంకటసుబ్బారెడ్డి, నందలూరు ఉప సర్పంచ్ ఇబ్బు, రాజంపేట జేసీఎస్ కన్వీనర్ నడివీధి సుధాకర్, అరిగె హరిబాబు, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, ఆనాల మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పోలా ఆధ్వర్యంలో చేరికలు

రాజంపేట టౌన్ : మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పలువురు పెద్దఎత్తున వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిలో పట్టణంలోని మెకానిక్‌లు, ఎర్రబల్లికు చెందిన యాభై కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పోలా కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



రాజంపేట: మైనార్టీలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆకేపాటి అమరనాథరెడ్డి

టీడీపీ నాయకుడు నారాయణ..

రాజంపేట రూరల్ : ప్రజాసంక్షేమ ప్రదాత, జననేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలనకు ఆకర్షితులై నందలూరు మండలం నల్లతిమ్మాయపల్లికి చెందిన సీనియర్ కాపు నేత, టీడీపీ నాయకుడు రామిశెట్టి నారాయణ తన అనుచరులతో కలిసి వైఎస్సార్‌సీపీలో చేరారు. మండల పరిధిలోని ఆకేపాడు నారంరాజుపల్లి వద్ద నున్న ఆకేపాటి ఎస్టేట్‌కు మంగళవారం విచ్చేసిన నారాయణ బృందానికి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. అందరికీ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని ఆకేపాటి అన్నారు. పార్టీలో చేరిన వారిలో నల్లతిమ్మాయగారిపల్లి వాసులతో పాటు శ్రీనివాసరెడ్డి, కె.కిరణ్‌కుమార్‌రెడ్డి, కె.దుష్యంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- బ్యాలెట్ నమూనాతో ఇంటింటి ప్రచారం
- పాల్గొన్న ఎమ్మెల్యే కొరముట్ల, ఎంపీపీ బాబుల్‌రెడ్డి

పుల్లంపేట : సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉదయం మండల పరిధిలోని వల్లూరు గ్రామ పంచాయతీలోని హరిజనవాడ, అరుంధతివాడ, చొప్పావారిపల్లి గ్రామాల్లో ఎంపీపీ ముద్దా బాబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో రైల్వేకోడూరు శాసనసభ్యులు, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి వైట్ కలర్ ఈవీఎంపై బ్యాలెట్ నమూనా సీరియల్ నెంబరు – 3, కోడూరు శాసనసభ అభ్యర్థిగా తనకు పింక్ కలర్ ఈవీఎంపై బ్యాలెట్ నమూనా సీరియల్ నెంబర్ – 1 పై తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో యువ నాయకులు రంజిత్‌రెడ్డి, మండల కన్వీనర్ ముస్తాక్, జెడ్పీటీసీ గీతాల రామనాథం, విజయ్‌కుమార్‌రెడ్డి, కార్తిక్, రంజిత్, రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చిన్నయ్య, కుంభం బలరామయ్య, రమేష్, యానాది, జయరామయ్య, శంకరయ్య, గణేష్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అగ్రహారం గ్రామ పునరావాస కల్పనకు కృషి

ఓబులవారిపల్లె: మంగంపేట అగ్రహారం తరలింపునకు అన్ని విధాల కృషి చేస్తానని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మంగంపేట అగ్రహారం ఆర్‌ఆర్ – 2 గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఓరుగంటి నవీన్‌కుమార్, మాజీ ఎంపీటీసీ సుబ్రమణ్యం అధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల, సాయికిషోర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొరముట్ల మాట్లాడుతూ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి సహకారంతో మంగంపేట కాపుపల్లె అరుంధతివాడ హరిజనవాడ, అగ్రహారం గ్రామాల తరలింపు చర్యలును చేపట్టామన్నారు. అగ్రహారం గ్రామం తరలింపునకు ఏపీఎండీసీ బోర్డు అప్రూవల్ చేసి ప్రభుత్వానికి నివేదిక రూ.45 కోట్లు మంజూరు చేశారని ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. చంద్రబాబు నాయుడు హయంలో మంగంపేటకు చేసింది శూన్యమని తెలియజేశారు. సీఎం జగన్ వల్లే మంగంపేట అభివృద్ధి సాధ్యమని మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో అగ్రహారం వైఎస్ఆర్‌సీపీ నాయకులు శివకుమార్, షేక్ కరీముల్లా, వెంకటేష్, సాయికిరణ్, సీనియర్ నాయకులు కొలూరి నారాయణరెడ్డి, గుత్తిరెడ్డి హరినాథరెడ్డి, ఉప సర్పంచ్ కొలూరు మధుసూదన్‌రెడ్డి, తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి, పోతల లక్ష్మీనారాయణ, అమరేశ్వర్‌రెడ్డి, మంగంపేట నాయకులు గజ్జల శ్రీనివాసులరెడ్డి, సింగమల రామచంద్రారెడ్డి, దేవకుమార్‌రెడ్డి, గల్లా నారాయణ, అంబికా రవి, వైఎస్సార్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఓబులవారిపల్లె: మంగంపేట అగ్రహారం గ్రామంలో ప్రచార దృశ్యం



పుల్లంపేట: ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొరముట్ల, వైఎస్సార్ సీపీ నాయకులు

ఐదేళ్లలో సంక్షేమాభివృద్ధి చేశాం



మేదరవీధిలో బజ్జీలు వేస్తున్న శ్రీనివాసులురెడ్డి

చిట్వేలి : రాష్ట్రంలో పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని వీధుల్లో సి.భాస్కర్ రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డిలతో కలసి ఆయన ప్రచారం నిర్వహించారు. అందరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ జగన్ పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎల్‌వీ మోహన రెడ్డి, మలిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, వేదవ్యాస్, ఎంపీటీసీలు గుండయ్య, శ్రీను, ఇంతియాజ్, అహ్మద్, అన్సర్ బాషా, గులాం బాషా, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

ఫ్యాన్‌కు ఓటేసి.. సంక్షేమ పథకాలకు ఊపిరిపోద్దాం



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మహిళా ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి

రాజంపేట రూరల్ : ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకొని రాష్ట్రంలో ప్రతి ఇంటికి అందుతున్న సంక్షేమ పథకాలకు ఊపిరిపోద్దామని జెడ్పీ ఛైర్మన్, రాజంపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మండల పరిధిలోని కొత్తపల్లి, కొత్తపల్లి వడ్డిపల్లి, కొత్తపల్లి దళితవాడ, మేడావారిపల్లి, అడవిరాచుపల్లి గ్రామాలలో మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు వెంటరాగా ఆకేపాటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారం కోసం విచ్చేసిన ఆకేపాటికి స్థానిక గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేలుళ్లు, కర్పూర హారతులు గజమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి గడప గడపకు వెళ్లిన ఆకేపాటి రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి ఒక ఓటు, అసెంబ్లీ అభ్యర్థి అయిన తనకు ఒక ఓటు ఫ్యాన్ గుర్తుకు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాలలో ప్రజలు ఆకేపాటి దృష్టికి తీసుకొచ్చిన పలు సమస్యలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీ సమస్యలు నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

సైబర్ మోసాలపై అవగాహన

రాయచోటి అర్బన్ : రాయచోటిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన బ్యాంకులో సైబర్ మోసాలు, ఆర్థిక కార్యకలాపాల నిర్వహణపై ఖాతాదారులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? ఆర్థిక విషయాల్లో ఎలాంటి ప్రణాళికతో ముందుకెళ్లాలి? వంటి అంశాలపై ఆ బ్యాంకు చీఫ్ మేనేజర్ జగదీశ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. రాయచోటితో పాటు లక్కిరెడ్డిపల్లి, గాలివీడు, రామాపురంతో పాటు ఇతర ముఖ్యమైన ఎస్‌బీఐ శాఖల్లో బ్రాంచ్ మేనేజర్ల ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సులు నిర్వహించారు.

విస్తృతం చేయాలి

రాయచోటి అర్బన్ : ఆశాకార్యకర్తలు పట్టణ ప్రాంతాల్లో తమ ఆరోగ్యసేవలను మరింత విస్తృతం చేయాలని అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్యమిషన్ పర్యవేక్షణాధికారి (డీపీఎంఓ) డాక్టర్ రియాజ్‌బేగ్ అన్నారు. మంగళవారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు పట్టణ ఆరోగ్య కేంద్రాల ఆశాకార్యకర్తల సమీక్షా సమావేశంను ఆయన డిఎస్ఎంఓ డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డితో కలసి నిర్వహించారు. ఆశా కార్యకర్తలు వారికి నిర్దేశించిన గృహాలను క్రమం తప్పకుండా సందర్శించి లబ్ధిదారులకు సేవలు అందించాలన్నారు. డీపీఓ మున్వీర్, పీఎంఎంవీవై జిల్లా సమన్వయకర్త విజయ్, హెల్త్ ఎడ్యుకేటర్ సుగుణ, వైద్యులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధిపై అవగాహన

గాలివీడు : టీబీ, కుష్టు వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని అడిషనల్ డీఎంహెచ్‌ఓ శైలజ సిబ్బందికి సూచించారు. మంగళవారం మండలంలోని నూలివీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య సిబ్బంది నిర్దేశించిన లక్ష్యాలను గడువులోపల పూర్తి చేయాలన్నారు. లెప్రసీ పారా మెడికల్ అధికారి రవికుమార్, సూపర్‌వైజర్ దేవేంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఇది కదా అభివృద్ధి..

- కనపడుతున్న గాంధీ కలలు కన్న గ్రామస్వరాజ్యం
- కోటి నిధులతో విస్తృతంగా సిమెంటు రోడ్లు
- 15 కాలనీ లే అవుట్లలో పూర్తైన 935 ఇల్లు నిర్మాణాలు
- మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

కలికిరి : మండలంలో 14 గ్రామ పంచాయతీలకు నూతన గ్రామ సచివాయాలు మంజూయ్యాయి. ఒక్కో గ్రామ సచివాలయానికి రూ.35 లక్షలు నుంచి రూ.40 లక్షలు వరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఇప్పటికే మండల పరిధిలో 11 గ్రామ సచివాలయాల నిర్మాణాలు పూర్తి చేసుకుని ప్రారంభమయ్యాయి. ఈ సచివాలయాల నుంచి ప్రజలకు సుమారు 600లకు పైగా సేవలందుతున్నాయి. గతంలో లాగా అన్ని రకాల ధృవీకరణ పత్రాల కోసం మండల కేంద్రాలకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా గ్రామాల్లో ప్రజల గడప ముందే ప్రజలకు అన్ని రకాల సేవలందుతుండటంతో జాతిపిత మహాత్మ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాకారమైందని ప్రజలు, విద్యావంతులు చర్చించుకుంటున్నారు. మండలంలో సచివాలయాలకు గానూ రూ.4.85 కోట్లు నిధులు ఖర్చు చేసింది ప్రభుత్వం.

■ కలికిరి పట్టణంలో ఉన్న ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం(సీహెచ్‌సీ) దాదాపు శిథిలావస్థకు చేరుకుంది. గతంలో ఏ ప్రభుత్వం ఆసుపత్రి అభివృద్ధిపై దృష్టి సారించలేదు. ఇప్పుడు కలికిరి సీహెచ్‌సీ రూపురేకలు మారాయి. రూ.6.48 కోట్ల నిధులతో రెండెకరాల విస్తీర్ణములో మంజూరు చేసి నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టడంతో ప్రస్తుతం నిర్మాణాలు దాదాపు తుదిదశకు చేరుకున్నాయి. 30 పడకల గదులతో కొత్తభవనాలు ఏర్పాటయ్యాయి. పూర్తి స్థాయిలో వైద్యులు, సిబ్బంది అందుబాటులోకి



కలికిరి పట్టణ పరిధిలో నిర్మించిన కలికిరి-4 రైతు భరోసా కేంద్రం

వచ్చారు. ఏర్పాటులో భాగంగా ప్రభుత్వం తొమ్మిది వైఎస్సార్ హెల్త్ క్లినిక్ భవనాలను మంజూరు చేసింది.

మండలంలో 15 కాలనీలు..

ఇళ్లులేని నిరుపేదలు లేకుండా చూడాలన్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పంలో భాగంగా మండలంలో 15 కాలనీల ద్వారా 1160 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు మంజూరు చేయడంతో జగనన్న కాలని ఇండ్లు మంజూరయ్యాయి. మూడు విడతలలో ఇప్పటి వరకు 935 హౌసింగ్ లబ్ధిదారులకు రూ.17.96 కోట్లు నిధులు జమయ్యాయి. గతంలో నియోజకవవర్గం నుంచి రాష్ట హౌసింగ్ బోర్డు చైర్మన్ ఉన్నా నియోజకవర్గంలో పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదు.

ప్రభుత్వాసుపత్రికి మోక్షం..

మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట..

వెనుకబడ్డ ముస్లిం మైనార్టీల అభివృద్ధిపై రాజంపేట పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో ఎంపీ సొంత నిధులు రూ.90 లక్షలు, ఏపీఎంపీసీ నుంచి రూ.45 లక్షలు నిధులు మండలంలో మసీదుల అభివృద్ధికి ప్రత్యేకంగా కేటాయించారు. కలికిరి పట్టణ పరిధిలో ముస్లిం సోదరులు పర్వదినాల్లో ప్రార్థనలు నిర్వహించుకోవడానికి ఎంపీ సొంత నిధులు రూ.15 లక్షలతో సైనిక పాఠశాల సమీపంలో భూమి కొనుగోలు చేసి, మరో రూ.15 లక్షల నిధులతో ఈద్గా ఏర్పాటు చేశారు.


కలికిరి సైనిక పాఠశాల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈద్గా

ఆర్బీకేలతో రైతుల ముంగిటకే సేవలు..

గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతు శ్రేయస్సే ధ్యేయంగా రైతు భరోసా కేంద్రాలు తీసుకువచ్చి రైతుల ముంగిటకే సేవలందివ్వడంతో పాటు రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను గ్రామస్థాయిలోనే రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. అలాగే రైతులు పండించిన పంటల ఉత్పత్తులను రైతు భరోసా కేంద్రాలలోనే కొనుగోలు చేస్తుండటంతో రైతులకు దళారీల బెడద తప్పినట్లైంది. రైతు భరోసా పథకంలో భాగంగా ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు పెట్టుబడికి గానూ ప్రభుత్వం రూ.13,500 ఆర్థిక సాయం అందిస్తోంది. రైతులకు సేవలకు గాను మండల పరిధిలో ఒక్కో భవనం రూ.23.8 లక్షల నిధులతో 11 కొత్త రైతు భరోసా కేంద్రాలు రూపుదిద్దుకున్నాయి. ఇందుకు రూ.2.62 కోట్లు నిధులు ప్రభుత్వం వెచ్చించి రైతాంగానికి పెద్దపీట వేసింది.

ఇళ్లులేని నిరుపేదలు లేకుండా చూడాలన్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పంలో భాగంగా మండలంలో 15 కాలనీల ద్వారా 1160 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు మంజూరు చేయడంతో జగనన్న కాలని ఇండ్లు మంజూరయ్యాయి. మూడు విడతలలో ఇప్పటి వరకు 935 హౌసింగ్ లబ్ధిదారులకు రూ.17.96 కోట్లు నిధులు జమయ్యాయి. గతంలో నియోజకవవర్గం నుంచి రాష్ట హౌసింగ్ బోర్డు చైర్మన్ ఉన్నా నియోజకవర్గంలో పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదు.

తాగునీటి శుద్ధి యంత్రాలు

పర్యటనలలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన వినతుల మేరకు రాజంపేట పార్లమెంటు సభ్యులు పీవీ మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు మండలానికి పది శుద్ధి తాగునీటి యూనిట్‌లను మంజూరు చేశారు. ఎంపీ నిధులు, మండల పరిషత్ నుంచి రూ.50 లక్షల నిధులతో ఈ యూనిట్‌లు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా వీటిని ప్రారంభించారు. దీంతో ప్రతి రోజు తాగునీటి కొనుగోలు సమస్య తీరిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామీణ రోడ్లకు మహర్దశ..


గుండ్లూరు గ్రామం జగిలవాండ్లపల్లికి అందుబాటులోకి వచ్చిన సిమెంటు రోడ్డు

మండలంలో ఏళ్ళ తరబడి దారి సక్రమంగాలేని గ్రామాలకు దారి సౌకర్యం అందుబాటులోకి వచ్చింది. మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో 28 పనులను రూ.కోటి నిధులతో 2.4 కిలో మీటర్ల మేర సిమెంటు రోడ్డును ఈ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేశారు. దీంతో ఎన్నో సంవత్సరాలుగా దారి సౌకర్యంలేని గ్రామాలకు సిమెంటు రోడ్ల సదుపాయం లభించింది.

అందుబాటులోకి డిజిటల్ లైబ్రరీలు..



మహల్‌లో అందుబాటులోకి వచ్చిన డిజిటల్ లైబ్రరీ

గ్రామీణ ప్రాంత యువతకు సాంకేతికతను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం డిజిటల్ లైబ్రరీలను తీసుకువచ్చింది. రూ.96 లక్షల నిధులతో మండల పరిధిలో ఆరు డిజిటల్ లైబ్రరీలు మంజూరు కాగా రెండు డిజిటల్ లైబ్రరీ భవనాలు అందుబాటులోకి వచ్చాయి. ఇంటర్నెట్ సదుపాయంతో కంప్యూటర్, ప్రింటర్, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అన్ని రకాల స్టడీ మెటీరియల్స్, న్యూస్‌పేపర్లు, మ్యాగజైన్‌లు ఇక్కడ అందుబాటులో ఉంటాయి.

సంక్షేమ సారథి జగనన్నను మరోసారి సీఎంను చేద్దాం


కేవీపల్లె : గోరంట్లపల్లె పంచాయతీలో ఎన్నికల ప్రచారం చేస్తున్న పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి


కోన గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న చింతల సాయికృష్ణారెడ్డి


కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ అరుణమ్మ

కేవీపల్లె : సంక్షేమ సారధి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేద్దామని పీలేరు, కేవీపల్లె మండలాల పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు అయ్యప్పరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గోరంట్లపల్లె, తువ్వపల్లె తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడారు. అన్ని వర్గాల ఆర్థిక అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విశేష కృషి చేసిందన్నారు. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలను మరోసారి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, సర్పంచ్‌లు ఆనంద్‌రెడ్డి, రాంప్రసాద్‌నాయుడు, నాయకులు గజ్జెల శీన్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, పి.ద్వారకనాథరెడ్డి, ఆనందరెడ్డి, దినేష్‌రెడ్డి, నాగేశ్వర, కత్తి వెంకటరమణారెడ్డి, సహదేవరెడ్డి, పెద్దసిద్దయ్య, నాగరాజ, ఈశ్వర, జగన్‌మోహన్‌రెడ్డి, గుణశేఖర్‌రెడ్డి, కె.వెంకటరమణారెడ్డి, సురేంద్రరెడ్డి, చిరసాని వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేను గెలిపించాలి

గుర్రంకొండ : రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలను మరొసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తనయుడు చింతల సాయికృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం గుర్రంకొండ పట్టణంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యేలకు తమ అమ్యూలమైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో వారిని గెలిపించాలని ప్రజలను కోరారు. సర్పంచ్ రౌనఖ్‌బాషా, ఎంపీటీసీ ఖాదిర్, మాజీ సర్పంచ్ జమీర్, నాయకులు జమీర్, అన్వర్, నూర్‌అహ్మద్, శివ, మగ్బీరాబాబు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి

పీలేరురూరల్ : ఈనెల 13న జరుగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదించాలని పార్టీ నాయకులు నాగభూషణం, కాటయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని తిరుపతి రోడ్డు ప్రాంతాల్లో ఈవీఎంలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈవీఎం యంత్రంలో ఎమ్మెల్యే అభర్థి చింతల రామచంద్రారెడ్డికి ఒకటో నెంబరు ఫ్యాను గు ర్తు, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి మూడో నెంబరులో ఫ్యాను గుర్తు బటన్ నొక్కి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రేమ్‌కుమార్‌నాయక్, కిషోర్, నారాయణ, సురేష్, కృష్ణయ్య, గురు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

కేవీపల్లె : సంక్షేమ, అభివృద్ధి పథకాలు రాష్ట ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట ఉపాధ్యక్షుడు టి.సాహిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని నూతనకాల్వ పంచాయతీ తొగటపల్లె, పందిళ్లవారిపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీగా మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిలను గెలిపించాలని కోరారు. అలాగే ఎంవీ పల్లె పంచాయతీ సర్పంచ్ రత్నాకర్‌రెడ్డి, నాయకులు రెడ్డెప్పరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాగేశ్వర, చంద్ర, చిన్నబాబు, రెడ్డిశేఖర, అస్లామ్, అంజి, భాస్కర, కిషోర్, అర్జున తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం

కలికిరి : మండలంలోని కలికిరి పంచాయతీ పరిధిలోని కొత్తపల్లి, చెరువుముందరల్లి, మునెళ్ళపల్లి పంచాయతీలో మంగళవారం వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. రాజంపేట ఎంపీ అభ్యర్థి పీవీ మిథున్‌రెడ్డిని, పీలేరు ఎమ్మెల్యేగా చింతల రామచంద్రారెడ్డిలను మళ్లీ గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు సతీష్‌రెడ్డి, మాసూం రఫీ, మధుసూదన్‌రెడ్డి, సాయిశరణ్‌రెడ్డి, షౌకత్‌అలీ, అమానుల్లా, ఎంపీటీసీ షాహీనా, ఇనాముల్లా, ప్రభాకరయ్య, వీరభద్రయ్య, రామలింగేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమంలో దేశానికే ఆదర్శం జగనన్న

వాల్మీకిపురం : సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని ఎంపీపీ అరుణమ్మ, ఏపీ ఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ చింతల శివానంద రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గండబోయనపల్లి పంచాయతీ బీదావాండ్లపల్లి, దళితవాడ, యర్రావాండ్లపల్లి, ఇట్లంవారిపల్లి, కొత్తకురవపల్లి, కొత్తవాండ్లపల్లి, గండబోయనపల్లి గ్రామాల్లో వారు ఇంటింటికి పర్యటించి, కరపత్రాలను పంపిణీ చేసి, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుర్రప్ప, నాయకులు సంజీవరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఉత్తన్న, ఓబుల్‌రెడ్డి, రాజారెడ్డి, కృష్ణాంజనేయులు, రాజన్న, శీన, హరి, సత్య, బాలు, ఖాదర్‌బాషా, కదిరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట తప్పని జగనన్నకు ఓటేద్దాం

కలకడ : ఇచ్చిన మాట తప్పని జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తనయుడు చింతల సాయికృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కోన, తిప్పిగారిపల్లె, గంగిరెడ్డిగారిపల్లె, దళితవాడ, రాగప్పగారిపల్లె, ప్యాళ్యెంమూల గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పీలేరు ఎమ్మెల్యే అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డిని, రాజంపేట ఎంపీ అభ్యర్థి పీవీ మిథున్‌రెడ్డిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కోన సర్పంచ్ జల్లా రాజగోపాల్‌రెడ్డి ఆయన ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి, జడ్పీటీసీ సభ్యురాలు హారిక, కలికిరి మార్కెట్‌కమిటీ మాజీ చెర్మన్ రవికుమార్‌రెడ్డి, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు వెంకట్రమణరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్ మోహన్‌రాజ్, ప్రదీప్‌రెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితురాలు సరళ, ఆర్‌బీకే చెర్మన్‌లు హరినాథరెడ్డి, శివకుమార్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సురేంద్రరెడ్డి, బాషాఖాన్, సంధీప్, అశోక్, శశి, రంగారెడ్డి, ఆంజి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

గుర్రంకొండ : ఐదు రోజుల క్రితం టీడీపీలో చేరిన వైఎస్సార్‌సీపీ నాయకులు ఎట్టకేలకు మళ్లీ సొంత గూటికి చేరుకున్నారు. ఇటివల ఐదురోజుల క్రితం గుర్రంకొండ పట్టణానికి చెందిన బేల్దార్ రషీద్‌తో పాటు పలువురు మైనార్టీ నాయకులు, యువకులు స్థానిక టీడీపీ నాయకుల సమక్షంలో టీడీపీ పార్టీలో చేరారు. ఈనేపథ్యంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు వారితో చర్చించి మళ్లీ పార్టీలోకి తిరిగి వచ్చేలా ఒప్పించారు. దీంతో మంగళవారం పలువురు టీడీపీలో చేరిన మైనార్టీనాయకులు, యువకులు తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరారు. వారందరికి పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తనయుడు చింతల సాయికృష్ణారెడ్డి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జమీర్, ఎంపీటీసీ ఖాదిర్, నాయకులు మగ్బీరాబాబు, జమీర్, శివ, నూరఅహ్మద్‌లు పాల్గొన్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే తనయుడు చింతల సాయికృష్ణారెడ్డి

పీలేరు : మండలంలోని యర్రగుంట్లపల్లె పంచాయతీ మారం రెడ్డిగారిపల్లెకు చెందిన పలువురు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. మంగళవారం పీలేరు, కేవీపల్లె మండలాల ఎన్నికల ఇన్‌చార్జి పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో అమరనాథరాజు, శ్రీరాములు రాజుతోపాటు వారి అనుచరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బాలం నరేంద్రరెడ్డి, అమరనాథరెడ్డి, బుల్లెట్ శేఖర్, భానుప్రకాష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పీలేరు రూరల్ : కలకడ మండలం యర్రకోటపల్లె పంచాయతీ సింగనొడ్డిపల్లెకు చెందిన బి.విష్ణువర్ధన్‌రెడ్డి టీడీపీలో గత పదేళ్లుగా కీలకనేతగా వ్యవహరించేవారు. మంగళవారం ఏపీ ఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ చింతల శివానందరెడ్డి సమక్షంలో విష్ణువర్ధన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. విష్ణువర్ధన్‌రెడ్డి వైఎస్సార్‌సీపీలో చేరడంతో యర్రకోటపల్లె పంచాయతీలో పార్టీకి మరింత బలం చేకూరినట్లైంది.


వైఎస్సార్‌సీపీలో చేరిన నాయకులతో పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి


వైఎస్సార్‌సీపీలో చేరిన విష్ణువర్ధన్‌రెడ్డి

ప్రధాన మంత్రి పర్యటనతో వాహనదారులకు
తప్పని తిప్పలు

కలికిరి : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా పోలీసులు ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. ఉదయం నుంచే ట్రాఫిక్ డైవర్షన్ చేపట్టినట్లు పోలీసులు ప్రకటన విడుదల చేశారు. మదనపల్లి వైపు నుంచి కలికిరి మీదుగా తిరుపతికి వేళ్లే వాహనాలను వాల్మీకిపురం నుంచి గుర్రంకొండ, కలకడ మీదుగా పీలేరుకు చేరుకుని తిరుపతికి వెళ్లా లి. తిరుపతి నుంచి మదనపల్లి వైపు వచ్చే వాహనాలను పీలేరు నుంచి కలకడ, గుర్రంకొండ, మీ దుగా వాల్మీకిపురం , మదనపల్లి వేళ్లేలా చర్యలు చే పట్టారు. కలకడ నుంచి కలికిరి మీదుగా సోమల వైపు వెళ్లే వాహనాలు మేడికుర్తి క్రాస్ నుంచి వాల్మీకిపురం వెళ్లి కలికిరికి చేరుకోవాలి, సోమల వైపు నుంచి వచ్చే వాహనాలు కలికిరి నుంచి వాల్మీకిపురం మీదుగా మేడికుర్తి క్రాస్, కలకడ వైపు వేళ్లేలా ట్రాఫిక్ మళ్లించారు. కలకడ వైపు నుంచి సమావేశానికి విచ్చేసే వాహనదారులు పాళెం కురవపల్లి పార్కింగ్, పీలేరు, సదుం, సోమల, వాల్మీకిపురం వైపు నుంచి వచ్చే వాహనాలు నగిరిపల్లి(యర్రపల్లి) నాలుగు రోడ్ల కూడలి వద్ద పార్కింగ్, కేవీపల్లి నుంచి ఒంటిల్లు, తిమ్మాపురం క్రాస్, గ్యారంపల్లి క్రాస్ వైపు నుంచే వచ్చే వాహనాలకు బాలయ్యాకుంటవడ్డిపల్లి పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. దీంతో వాహనదారులకు తిప్పలు తప్పేటట్లు లేదు.

అభివృద్ధికి పట్టం కట్టండి


ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి హారతులు పడుతున్న మహిళలు


కుమ్మరపల్లె ప్రచారంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్‌కుమార్‌రెడ్డి


కమాలమర్రిలో బైక్ ర్యాలీని నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ పార్టీ శ్రేణులు

రాయచోటి టౌన్ : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి పట్టం కట్టాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం 17వ వార్డులోని పాదలపల్లెలో ఆయన ప్రచారం నిర్వహించారు. రాత్రి వేళ్ల కూడా హారతులతో ఆహ్వానించారు. ఎమ్మెలే మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందరికీ అందాలన్నా రాష్ట్రం మరింత ఎక్కువగా అభివృద్ధి సాధించాలన్నా మళ్లీ సీఎంగా జగన్‌ను గెలిపించుకోవాలని ఓటర్లకు సూచించారు. ఏపీ స్టేట్ సివిల్ సప్లైడైరెక్టర్ పోలు సుబ్బారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆనందరెడ్డి, కౌన్సిలర్ చంద్రశేఖర్, గోపాల్‌రెడ్డి, హరినాథరెడ్డి, దివాన్, సైకం రమేష్‌రెడ్డి, అశోక్, వాల్మీకి సంఘం అధ్యక్షులు గువ్వల బుజ్జిబాబు, యర్రయ్య పాల్గొన్నారు.

గాలివీడులో..

గాలివీడు : రాజంపేట ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీకాంత్‌రెడ్డిలను ఓట్లు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ పార్టీ మండల ఇన్‌చార్జ్ గడికోట సుదీప్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం మండలంలోని చీమలచెరువు గ్రామం కమాలమర్రిలో వైఎస్సార్‌సీపీ ఎన్‌ఆర్‌ఐ కానాల ధనుంజయరెడ్డి ఇచ్చిన విందుకు హాజరై, అనంతరం ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మండల నాయకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు.

సంబేపల్లెలో..

సంబేపల్లె : దేవపట్ల, ఎస్టీ కాలనీ, వైఎస్సార్ నగర్‌లో సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ఎంపీపీ నాగశ్రీలక్ష్మీ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ రారాజును సీఎం పీటం ఎక్కిద్దాం..

సంబేపల్లె : స్థానిక నాయకుడు రజనీకాంత్‌రెడ్డితో నాగిరెడ్డిగారిపల్లి పంచాయతీలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు.

కుమ్మరపల్లెలో ఎన్నికల ప్రచారం

రామాపురం : మండలంలోని కుమ్మరపల్లె మన్నేరువాండ్లపల్లెలో వైఎస్సార్‌సీపీ రాష్ట అధికార ప్రతినిధి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి ఎమ్మెల్యేగా శ్రీ కాంత్‌రెడ్డిని, ఎంపీగా మిథున్‌రెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. హసనాపురం గ్రామం పప్పిరెడ్డిగారిపల్లెలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారాన్ని నిర్వహించారు. మండల నాయకులు మహేశ్వర్‌రెడ్డి, చలమారెడ్డి, నాగేందర్‌రెడ్డి, గ్యాస్ సుబ్బారెడ్డి, వినోద్‌కుమార్‌రెడ్డి, రా మ్మోహన్ రెడ్డి, అమర్‌నాథరెడ్డి, నీలకంఠారెడ్డి, చెన్నారెడ్డి, ఈ శ్వర్‌రెడ్డి, రవీంద్రనాథరెడ్డి, శివారెడ్డి, చంద్ర, రెడ్డయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంపై పర్యవేక్షణ

సంబేపల్లె : మండల పరిధిలోని దేవపట్ల, శెట్టిపల్లి తదితర గ్రామాలలో మంగళవారం మాజీ ఎమ్మెల్సీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యండపల్లి శ్రీనివాసులురెడ్డి పర్యటించారు. మండలంలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంపై పర్యవేక్షించి స్థానిక నాయకులకు పలు సూచనలు చేశారు. రా యచోటి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న గడికోట శ్రీకాంత్‌రెడ్డిని, రాజంపేట పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. దేవపట్ల సర్పంచ్ గోపాల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఉపేంద్రనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఇందిరమ్మ, మాజీ సర్పంచ్ భాగ్యమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.